C.S. (M) 2013

**A–BRL–M–UFMC**

# TELUGU

**(Compulsory)**

*Time Allowed : Three Hours*

*Maximum Marks : 300*

## QUESTION PAPER SPECIFIC INSTRUCTIONS

**Please read each of the following instructions carefully before attempting questions.**

All questions are to be attempted.

The number of marks carried by a question is indicated against it.

Answers must be written in **TELUGU** unless otherwise directed in the question.

Word limit in questions, wherever specified, should be adhered to and if answered in much longer or shorter than the prescribed length, marks may be deducted.

Any page or portion of the page left blank in the answer book must be clearly struck off.

---

Q.1. ఈ క్రింది వానిని మూడు వందల పదాలకు మించకుండా ఒక చిన్న వ్యాసాన్ని రాయండి :—

**2×50=100**

Q. 1(అ) మనం పనులతో జీవిస్తామే కాని సంవత్సరాలతో కాదు. 50

Q. 1(ఆ) ఏ ఒక్క సంఘము చట్టానికి లోబడకుండా జీవించదు. 50

Q.2. ఈ క్రింది ఖండికను జాగ్రత్తగా చదివి, దాని చివర ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి:—

**6×10=60**

పత్రికా సంపాదకులలో విభేదాలుండడం పరిపాలకులకు ఒక వరప్రసాదమని చెప్పవచ్చు. అంటే పత్రికల బలం, పలురకాలైన గొంతుకలతో మాట్లాడడం వల్ల క్షీణిస్తుందనే చెప్పాలి. ఇది ఎలుగెత్తి చెప్పడం వల్లనో లేక పాఠకులు ఎక్కువగా ఉండడం వల్లనో ప్రజలకు అందుతుందని, వాళ్ళను ప్రభావితం చేస్తుందని చెప్పలేము. పత్రికాబలం అన్నది అంతుపట్టజాలనిది. అది పత్రికల ధనార్జన పైన గానీ, పత్రికలు ఎక్కువగా అమ్ముడుపోతున్న విధానం మీద గానీ ఆధారపడడంలేదు.

పత్రికల అమ్మకం ఆ పత్రిక గొప్పదని ప్రజలు స్తుతిస్తున్నారని అనుకోకూడదు. ఆ పత్రికలోని లోపాలను గుర్తించి వాటిని ఎలా ఇతరులు గర్వపడే విధంగా తీర్చిదిద్దాలి. సినిమాలో 'బాక్స్ ఆఫీస్ హిట్' లాంటిదే ఇది కూడా. సినిమాల బలం ఆయా పాత్రల అభినయానుసారంగా మారుతుంటాయి. వ్యాపార దృష్ట్యా అభివృద్ధిచెందిన సినిమాలు; కళాత్మకంగాను, గొప్పవిగా ఉన్న సినిమాలకు భిన్నంగా ఉంటాయి. దీనికి కావలసిన కళాత్మకదృష్టి ప్రేక్షకులందరిలోను ఉండదు. ఈ కళాత్మక అభిరుచి కలిగినవారు చాలా తక్కువ మంది ఉంటారు. కళాత్మకదృష్టి కలిగినవాళ్ళు, ఒక సినిమాలోని సంతోషాన్ని తమకు తెలియకుండానే అనుభవించేవాళ్ళూ ఉంటారు. ఈ రెండవ వర్గాన్ని అభివృద్ధి చేయడమే పత్రికల, సినిమాల ముఖ్యోద్దేశ్యంగా ఉండాలి. కృషి రెంటికీ ఒకటే. ఆకర్షణకులోను కాకుండా ఉండడం రెంటికీ సమాన ధర్మమే.

Q. 2(i) ఏ రెండు విషయాలను వ్యాసకర్త తులనాత్మకంగా చూస్తున్నాడు? 10

Q. 2(ii) ప్రజలు ఏ విధంగా తమకు అనుగుణమైన పత్రికపై చర్యలు తీసుకొంటున్నారు? 10

Q. 2(iii) వ్యాసకర్త ఏ విధమైన 'అస్త్రాన్ని' ఉపయోగిస్తున్నాడు? 10

Q. 2(iv) వ్యాసకర్త పత్రికల ఉద్దేశ్యాన్ని ఎలా చూపిస్తున్నాడు? 10

Q. 2(v) వ్యాసకర్త ఎటువంటి ప్రజలను ఒప్పుకొనడం లేదు? 10

Q. 2(vi) పత్రికను ఏ విషయం తప్పుడు దోవను పట్టించగలదు? 10

Q. 3. ఈ క్రింది ఖండికను ఒకదానిలో మూడు వంతుల పదాలలో కుదించి రాయండి. దీనికి శీర్షిక పెట్టడం అనవసరం. (పేర్కొన్న పదాల సంఖ్యకన్నా ఎక్కువ రాయడం వల్ల మార్కులు పోతాయి) :— **60**

ప్రస్తుత ప్రపంచంలో 'దేశం' మరియు 'దేశ రాష్ట్రం' అన్న పదాల నిర్వచనాలు సరిగా తెలియడం లేదు. 'దేశ రాష్ట్రం' నిర్వచించడం సులభమే. అవి ప్రపంచ రాజకీయ సంస్థలలో చెప్పుకోదగిన విభాగాలుగా ఉన్నాయి. అవి సార్వభౌమ రాజ్యాలకు సమానంగా చెప్పబడుతాయి. అవి ఒక్కొక్కటి ఐక్యరాజ్యసమితిలో ఒక భాగంగా పరిగణింపబడుతాయి. అవి ఆంగ్ల భాషలో 'కంట్రీస్' అని పేర్కొనబడుతాయి. వాటిని సులభ పద్ధతిలో రాష్ట్రాలని పేర్కొనవచ్చు. కానీ దేశ రాష్ట్రాలకన్నా చిన్నవిగా ఉన్న వాటిని పేర్కొనడం విచారకరమైనది.

దేశ రాష్ట్రాలనూ, సార్వభౌమ రాష్ట్రాలను సమానంగా చూడవచ్చు అన్న అభిప్రాయం కలుగవచ్చు. కానీ ఇది పెడత్రోవను పెట్టవచ్చు. ఎందుకంటే ఈ ఆధునిక కాలంలో సార్వభౌమత్వమన్నది చాలా తరుగుదలలో ఉండడమే. నిజంగా 'దేశ రాష్ట్రాలు' తమ సార్వభౌమత్వాన్ని కొద్దిగా అంతర్జాతీయ సంస్థలకు విడిచి పెట్టాయి. ఈ అంతర్జాతీయ సంస్థ అయిన ఐక్యరాజ్యసమితి ఒక చక్కటి ఉదాహరణ. ఎందుకంటే ఐక్యరాజ్యసమితి దేశ రాష్ట్రాల నుండి తమ ఆధిపత్యాన్ని గ్రహిస్తుంది. అంతేకాని ఆ సమితి దేశ రాష్ట్రాలపై తమ ఆధిపత్యాన్ని చూపదు. దేశానికీ, దేశానికీ మధ్య అధికార బలంలోను, అంగీకారత్వంలోను గడ్డు సమస్యలున్నాయి. ఒక ప్రక్కన

ఈ సమితి కొన్ని పెద్ద దేశాలకు చాలా అధికారాలిస్తున్నది. మరో ప్రక్కన కొన్ని చిన్న రాష్ట్రాలు తమ పొరుగున ఉన్న అధికార వర్గాలతోను లేక అంతర్జాతీయ సంస్థల ఆదరాభిమానాలకు లోబడి ఉండవలసిన పరిస్థితి ఏర్పడి అనేక విధులలో స్వయం ప్రతిపత్తి కోల్పోతున్నది.

అనేక దేశ రాష్ట్రాలు తమను దేశాలనే వ్యక్తీకరిస్తున్నాయి. ఇలా ఉన్న పరిస్థితులలో మనమెందుకు దేశ రాష్ట్రాన్ని, దేశాన్ని ఒకేలాగా పరిగణించకూడదు. కానీ ఇది సాధ్యం కాదు. వాటి వాటికి చట్టపరమైన తేడాలున్నాయి. దేశ రాష్ట్రం ఒక ప్రత్యేక చట్టపరమైన విభాగం. దేశం అన్నది ప్రజలు. కానీ ఆధునిక ప్రజలు తమకు తాము 'దేశమే' అనుకొని 'దేశ రాష్ట్రాని'కున్న స్థాయిని పొందాలనుకొంటున్నాయి. కానీ ఈ పరిస్థితి చాలా తక్కువగానే ఉంది. అనేక మంది వ్యాఖ్యాతలు ఇంతకు ముందు సోవియట్ యూనియన్లో ఎక్కువ ప్రాముఖ్యత కలిగిన గణతంత్ర రాజ్యాలు - జార్జియన్లు, లిథుంనియన్లు మరియు ఉక్రైనులు - స్వాతంత్ర్యానికి ముందు దేశాలలాగే ఉండేవని తెలిపారు. కానీ దేశంలో గణుతికెక్కిన ప్రాంతాలు, ఉదాహరణకు - స్కాట్‌లాండ్. ఎక్కువ మంది తమకు 'దేశ రాష్ట్ర' ప్రతిపత్తి ఉన్నదని ఎంచి దానిని అమలు పరచాలని తలంచారు. చాలా చిన్న మార్పుతో ప్రత్యేకత, స్వాతంత్ర్యము ఉంటే చాలు అని కూడా చెప్పారు. రాజకీయ పార్టీలు ఆధునిక దేశ రాష్ట్రానికి ఒక విధమైన అనాలోచనాత్మకము, అతి ప్రాచీనము, కొన్ని వేల సంవత్సరాలకు ముందున్నది. ఈ ప్రాచీన రాజకీయ పార్టీలే ఆధునిక కాలంలో దేశ రాష్ట్రాలుగా మారి, ఆధునిక కాలంలో అవి వేళ్ళూని ఉన్నాయని చెప్పవచ్చు. ఆస్ట్రో-హంగేరియన్, రష్యన్ మరియు ఒట్టోమన్ రాజ్యాలు 1917/1918 సంవత్సరాలలో ఉన్నవి వంశపారంపర్య రాజ్యాలే. ఆ ప్రజలందరికీ సమమైన జాతీయ ప్రత్యేకత లేకుండెను. సోవియట్ యునియన్ 1991 వరకు పలురకాలైన సంస్కృతులను అలవరుచుకొన్నదే అయినా అనేక దేశాలను ఇముడ్చుకొని ఉన్నదే. ఇప్పటికి కూడా 'దేశము' 'దేశ రాష్ట్రము' సులభంగా ఒక సూత్రం మీద నడవదని చెప్పవచ్చు. దేశ రాష్ట్రాలు తమ రాజకీయ పార్టీలను దేశాలుగా పేర్కొన్నా చాలా దేశాలు ప్రజాసాంద్రత కలిగివున్నా అవి దేశాలుగా పేర్కొనబడడం లేదు. బ్రిటనులో చాలా మంది స్కాట్స్ మరియు వేల్స్ ఉన్నా వాళ్ళు బ్రిటిషు దేశానికి చెందిన వాళ్ళే. వాళ్ళను స్కాట్ బ్రిటిష్, వేల్స్ బ్రిటిష్ దేశస్థులని పిలుస్తున్నారు. అరబ్బు దేశ రాష్ట్రంలో చాలా మంది తాము అరబ్బు దేశ వాసులమని తలచినా వాళ్ళు ఇరాక్ నుంచి మొరక్కో మరియు సౌత్ ఈమన్ వరకు వ్యాపించి ఉన్నారు.

చాలా మంది భాషాపరమైన గుర్తింపు ఎక్కువగా ఉన్న వాళ్ళలో దేశపు గుర్తింపు చాలా తక్కువగా ఉన్నది. కానీ ఇది అంత ముఖ్యమైనది కాదు. దీనికి ఉదాహరణలుగా మొదటి అమెరికన్లు లేదా ఆఫ్రికన్ తెగల విభాగాలను చెప్పవచ్చు.

దేశము, దేశ రాష్ట్రం రెండూ ఒకటే అని చెప్పడానికి వీలులేదు కానీ ఈ రెండింటికీ దగ్గరి బాంధవ్యాలున్నాయి. ఆంటోనిస్మిత్ (చూడుము-స్మిత్ 1991) దేశాన్ని రెండు విధాలుగా విభజించాడు. ఒక జాతి ముఖ్యంగా జనసాంద్రత ప్రాంతాలుగా అభివృద్ధి చెందినదిగాను, ఒక రాష్ట్రంలో సమాన జాతీయతా భావాలు కలిగిన విభిన్న జనసాంద్రతను మరొక విభాగంగా పేర్కొన్నాడు.

**(434 పదాలు)**

Q.4. ఈ క్రింది ఆంగ్ల ఖండికను తెలుగులోనికి అనువదించండి :— **20**

Raman completed school when he was just eleven years old and spent two years studying in his father's college. When he was only thirteen years old, he went to Madras (which is now Chennai) , to join the B.A. course at Presidency College. Besides being young for his class, Raman was also quite unimpressive in appearance and recalls, '.....in the first English class that I attended, Professor E.H. Elliot addressing me, asked if I really belonged to the junior B.A. class, and I had to answer him in the affirmative'. He, however, stunned all the sceptics when he stood first in the B.A. examinations.

Seeing what a brilliant student he was, his teachers asked him to prepare for the Indian Civil Services (ICS) examination. It was a very prestigious examination and very rarely did non-Britishers get through it. Yet Raman had impressed his teachers so much that they urged him to take it up at such an early age. In spite of their student's brilliance, the plan was not to work. Raman had to undergo a medical examination before he could qualify to take the ICS test and the Civil Surgeon of Madras declared him medically unfit to travel to England ! This was the only examination that Raman failed, and he would later remark in his characteristic style about the man who disqualified him, 'I shall ever be grateful to this man,' but at that time, he simply put the attempt behind him and went on to study Physics.

Q.5. ఈ క్రింది తెలుగు ఖండికను ఆంగ్లంలోనికి అనువదించండి :— **20**

డబ్బు అన్నది ఒక చేతి నుండి మరొక చేతికి మారే విక్రయ వస్తువు అని నిర్వచించవచ్చు. ప్రాచీన కాలంలో వస్తువుకు వస్తువు లేదా ఏదైనా ఒక పదార్థం మూలంగా ఉండేది. వీటిని అనుసరించడంలో అమ్మేవాళ్ళకు, కొనేవాళ్ళకు చాలా ఇబ్బందులు కలిగేవి. కొనేవాళ్ళు అమ్మకపు ధరను ఒప్పుకోవడంలోను చిక్కులుండేవి. దీనిని సులభతరం చేయడానికి డబ్బు ప్రాముఖ్యత వహిస్తుంది. సంఘంలో ప్రాధాన్యత, కార్మిక వర్గీకరణ - రెండూ ముఖ్యమైన అంశాలు. ఈ రెండింటినీ సులభతరం చేసేది డబ్బు. డబ్బు దేనితోనైనా, ఏ రూపంలోనైనా తయారుచేయవచ్చు. కానీ దానికి చట్ట, సంస్కృతులు విధిగా ఉండాలి. అందరూ దానిని ఒప్పుకొనడమే ముఖ్యమైన విషయం. ప్రాచీన కాలంలో పశువులు, పెంకులు, బియ్యం, టీ - డబ్బుగా ఉపయోగించారు. ఆధునిక కాలంలో అభివృద్ధిచెందిన దేశాలు కాగితంగానీ, లోహంగానీ ఉపయోగిస్తున్నారు. నాణాలు, నోట్లు రూపంలో ఉన్న డబ్బు - తీసుకెళ్ళడానికి అనువుగాను, ఎక్కువ కాలం ఉండే విధంగాను, సజాతీయమైనదిగాను, అందరూ అంగీకరించే విధంగాను ఉండడం ముఖ్యమైనది. ఇందులో ముఖ్యంగా బంగారు, వెండి, రాగి, నికెలు ఉపయోగింపబడుతాయి. నోట్లు అనేక విధాలుగా ప్రచురింపబడతాయి. డబ్బు కొనుగోలుకు మాత్రమే కాకుండా, విలువలను గుర్తించడానికి, దాని ములంగా తులనాత్మకంగా చూడడానికి, రుణాల డబ్బును

గుర్తించడానికి మరియు విలువలను నిలబెట్టుకోవడానికి డబ్బు ఉపయోగపడుతుంది. ప్రామాణిక ధనం మరియు అధికారికంగా తెలియజేసే బిళ్ళకూ చాలా తేడా ఉన్నది. మొదటిది వస్తువు యొక్క ప్రామాణికతను తెలిపేది, దానితో ఇతర వస్తువుల ప్రామాణికతను కూడా తులనాత్మకంగా తెలియజేసేది. ప్రామాణిక డబ్బు వస్తువులో ఉన్న అంశాలను తెలుపుతుంది. కానీ అధికారికంగా తెలియజేసే బిళ్ళ చట్టం లేక ఎగుమతి దిగుమతులకు సంబంధించిందే అయివుంటుంది గానీ, లోపలి వస్తువుకు సంబంధించినది కాదు.

Q. 6(అ) ఈ క్రింది వాటిని మీ సొంత వాక్యాల్లో ప్రయోగించండి :— **5×2=10**

(i) తామరాకు మీద నీటి బొట్టు 2

(ii) నడమంత్రపు సిరి 2

(iii) అడవిగాచిన వెన్నెల 2

(iv) తప్పటడుగు వేయు 2

(v) కడుపులో బల్లెం. 2

Q. 6(ఆ) ఈ క్రింది వాటికి సమానార్థక పదాలను వ్రాయండి :— **5×2=10**

(i) మార్జాలము 2

(ii) గర్భము 2

(iii) వ్యాధి 2

(iv) నీళ్ళు 2

(v) ఇల్లు. 2

Q. 6(ఇ) ఈ క్రింది వాటికి వ్యతిరేకార్థక పదాలను వ్రాయండి :— **5×2=10**

(i) పొడుగు 2

(ii) మంచి 2

(iii) సద్గతి 2

(iv) దుర్మార్గము 2

(v) బయట. 2

Q. 6(ఈ) ఈ క్రింది వాటికి బహువచనాలు వ్రాయండి :— 5×2=10

(i) ఇల్లు 2

(ii) గది 2

(iii) కలం 2

(iv) తాబేలు 2

(v) గుడి. 2